# నీవు దేనిని విశ్వసించుచున్నావు అనునది ప్రాముఖ్యమైనది!

**It does matter what you believe**


**ప్రచురణకర్త వివరణము:**

**Publisher's note:**

డెన్నిస్ గిల్లెట్ అను ఈ గ్రంథకర్త రోమన్ కాథలిక్‌గా పెంచబడి, యాజకత్వము కొరకు శిక్షణను ప్రారంభించాడు. అతని బైబిలు పఠనము అనేక సందేహములు కలగడానికి కారణమైంది. ఆయనకు ఇవ్వబడిన సమాధానాలు ఆయనను తృప్తిపరచనందున ఇంకా లోతుగా గ్రంథపఠనం చేసాడు. చివరికి దేవుని గురించి మరియు సువార్తను గురించి ఆయన విశ్వాసమును అంతటిని పూర్తిగా మార్చుకున్నాడు. నేడు ఆయన, క్రీస్తు రెండవరాకడకొరకు మరియు మృతుల పునరుత్థానము కొరకు నిరీక్షిస్తూ, నిద్రించియున్నాడు.

ఈ చిన్న పుస్తకము ౧౯౯౯ సంవత్సరమునందు దక్షిణ ఆసియాలో ప్రచురించు నిమిత్తము, క్రిస్టడెల్ఫియన్ మేగజైన్ మరియు ముద్రణ సంస్థ బర్మింగ్‌హామ్, ఇంగ్లాండు, వారి అనుమతితో ముద్రించబడినది.



**ఇతర కరపత్రములకొరకు ఈః క్రింది చిరునామాకు వ్రాయండి:**

**క్రిస్టడెల్ఫియన్స్**

**జి.పి.ఒ. బాక్స్ - 159,హైదరాబాదు (ఆ.ప్ర.) 500 001, ఇండియా.**

# నీవు దేనిని విశ్వసించుచున్నావు అనునది ప్రాముఖ్యమైనది!

**It does matter what you believe**

ఎన్నో మతశాఖలు ఉన్నప్పటికీ బైబిలు గ్రంథము ఒక్కటే


**డెన్నిస్ గిల్లెట్**

**Dennis Gillett**


## ఎన్నో మతశాఖలు వున్నప్పటికీ బైబిలు గ్రంథము ఒక్కటే

**There are many religions but there is only one Bible**

ఈ చిన్న పుస్తకముయొక్క పేరు ఎంతో ఆసక్తికరంగావున్నది. బైబిలు గ్రంథము అనునది ఒక్కటే అను అంశమును నమ్ముటకొరకు మరియు ఒప్పుకొనుటకొరకు ఈ పుస్తకముయొక్క పేరు వివేచనను కలిగించేదిగావున్నది. నిశ్చయముగా బైబిలు ఒక్కటే అనునది సత్యమేనా? భాషలు వేరైననూ, పురాతానమైనదైననూ, నవీనమైనదైననూ, ఎన్నో తర్జుమాలలో ముద్రించబడుచున్ననూ – బైబిలు మాత్రం ఒక్కటే. ఈ అంశమునందు ఏకభావము కలిగివుండుటకొరకు బైబిలునందు, ఒక్కవచనముకూడా ఎంత మాత్రము మార్పు చేయబడలేదు. వందలాది పండితులు ఈ గ్రంథమందున్న విషయాలను ఎంతో చురుకుగా బయలుపెట్టివున్నారు. ఈ అంశమునకు విరోధమైన ఏకరకమైనటువంటి ఫిర్యాదులకైననూ సమాధానము చెప్పేవిధంగా కొన్నివేల కలములు సిద్ధంగా ఉన్నవి. బైబిలు అనునది అసాధారణమైనది, అసాధారణమైనది అను పదం ఉపయోగించుటద్వారా పరోక్షంగా, బైబిలు ఒక్కటే అని తెలియజేస్తున్నది. ప్రతి దేశంలోనూ ఇది ఒక్కటే మరియు ఇందులోని పుస్తకముల సమూహము కూడా చెక్కుచెదరకుండనున్నది.

ఎన్నో మతశాఖలవారు, వారి వ్యక్తిగత సాక్ష్యము ఒకే విధమైనదిగా వుండవలెనని భావిస్తున్నారు. కొందరైతే, వివిధ రకాలైన నామములు కలిగివున్నప్పటికీ మతం ఒక్కటే అని చెప్పెడి వారు కూడా కొందరున్నారు. ఇవి వివిధ శాఖలను మరుగుచేయడానికి ఉపయోగించే యుక్తితో కూడిన నోటిమాటలు మాత్రమే. వేరు వేరు కారణాలకు వేరు వేరు నామములను కలిగివున్నారు. వాస్తవంగా వారి భావాలలో కావలసినంత తేడాలు ఉండుట సత్యమైనప్పటికీ కొన్ని విషయాలలో వారు ఏక భావాలనే కలిగివున్నారు. ఒక మతంయొక్క బోధనలను ఇంకొకమతంయొక్క బోధనలకు ఎంతో తేడావున్నది. అదేవిధంగా క్రైస్తవ్యంలోనూ, ఒక సంఘముయొక్క బోధనలకు ఇంకొక సంఘముయొక్క బోధనలకు ముఖ్యంగా మూలాధారమైన విషయాలలో కూడా ఎంతో వ్యత్యాసమున్నది. అంతేకాకుండా కొన్ని సందర్భాలలో ఒకే మతంలోకాని లేక ఒకే క్రైస్తవ సంఘంలోకాని, వారి భావాలకు మరియు ఆచారాలకు ఒకదానికొకటి వ్యతిరేకత కలిగివుంటాయి. ఏ విషయమైనా కానీ దాని ప్రతిఫలాన్ని బట్టి దానంతట అదే ఫలితాన్ని ఋజువు చేస్తూవుంటుంది. ఏ వ్యక్తి

అయిననూ నిజమైన మతం ఏది అని పరిశీలన చేసినయెడల అతడు అయోమయంతో ఎటూ తోచక చిక్కుల్లో పడటం జరుగుతుంది. మరియు ఒకే బైబిలు ఆధారంగా ఉన్నప్పటికిని గుంపులు గుంపులుగా ఉన్న సంఘముల సిద్ధాంతాలను ఎదుర్కొన్నప్పుడు క్రైస్తవులు, ఒత్తిడితో ఎంతో వేదనకు గురి అవుతున్నారు. ఏది సత్యమని నిర్ణయించుకొనలేకపోవుచున్నారు. వాస్తవానికి క్రైస్తవుల ప్రధానమైన సమస్య ఏంటంటే, ప్రతి సంఘము కూడా బైబిలునకు సంబంధించినదై, వారి బోధనలకు మూలాధారముగా బైబిలును కలిగివుండుటే. ఈ పరిస్థితి ఏలా కలిగింది?

## వ్యత్యాసములు ప్రసిద్ధి చెందుట

**The Development of Differences**

కాథలిక్ మతంనుంచి వేరుపడిన ప్రొటెస్టంట్‌లు (Protestant Reformers) మరియు మత ఉద్ధారకులు, ముందుగా రోమా సంఘము (Church of Rome)నకు విరోధంగా, ఆ తరువాత వారి నుంచి వేరుపడినారు. వారి వాదన ఏంటంటే, పరిశుద్ధ గ్రంథము, సంపూర్ణ గ్రంథము మరియు, ఇది తప్ప వేరేది ఏదియు ప్రాముఖ్యమైనది కాదు, అని వారు అనేవారు. మరియు వారి సిద్ధాంతము ప్రకారంగా, ప్రజలు తమకు తాము బైబిలును చదివినట్లైతే, వారు దేవునిగూర్చిన సత్యమును, మరియు ఆయన ఉద్దేశ్యమును తెలుసుకొనగలరు, అటుతరువాత సర్వసామాన్యమైన విశ్వాసముద్వారా ఐక్యత కలిగినవారైవుంటారు.

ప్రొటెస్టనీయుల సిద్ధాంతముయొక్క ఆశాభంగములలో ముఖ్యమైనది, వారి సిద్ధాంతము క్రియను కోల్పోవడమే. ఈ ప్రొటెస్టనీయుల సంఘస్థాపకులు, క్రైస్తవ్యంలో ఐక్యత కలిగివుండులాగున ఆశిస్తే, అనేకమైన వీరుద్ధ భావాలతో, బైబిలుద్వారా పొందిన వివిధ సందేహాలతో అర్థం, పర్థంలేని వాదనలతో తల, తోక లేని మత సంఘాలుగా నేడు మనచుట్టూ గుంపులు, గుంపులుగా వ్యాపించివున్నాయి. వీటికి గల కారణాలలో ఒకటి చూసినట్లైతే, నేటి నవీన ప్రపంచ గమనంలో, అనేకమైన వేరు వేరు సంఘాలుగా వృద్ధిలోనికిరావడం క్రైస్తవ్యమునకే సిగ్గుకరంగా ఉంది. అదేవిధంగా వ్యక్తిగత స్వేచ్ఛ కలిగివుండుటద్వారా వివిధములైన భావాలను వ్యక్తపరచుటద్వారా ప్రొటెస్టంటు సంఘము దుర్భలమైన స్థితికి రావటానికి కారణమైనది. బైబిలును మూలాధారముగా భావించుకున్ననూ ప్రొటెస్టంట్‌ల సంఘము, శతాబ్దాలుగా, వారి మధ్య అనేకమైన వ్యత్యాసములను పెంపొందించుకున్నారు.

మతస్థాపకుల లక్ష్యము సరియైనదికాదా? వారి భావాలు, బైబిలుయొక్క బోధనలు అన్నియు సరియైనవిగా వున్ననూ, మనుష్యులు వ్యక్తిగత సాక్ష్యములద్వారా వారి సంఘము క్షీణించిపోయినదా? వారి భావాలు సరియైనవి కానందువలన ప్రతికూలమైన ఫలితాలు కలుగలేదు అని అనుకొనుట తప్పు. అయితే తరువాత అంశములలో వివరించిన విధంగా, సంఘములలో మతపరమైన సత్యము కొరవడటానికి అనేకమైన ఇతర కారణాలు కూడా కలవు.

పరిశుద్ధ గ్రంథము, తనకు తానుగా సమస్తమును పొందుపరచుకొని మరియు అన్ని అంశములగురించి ఎంతో స్పష్టమైన సమాచారమును కలిగివున్నట్లుగా బోధిస్తూవున్నది. బైబిలు అనగా – దేవుడు తన ప్రజలతో మాటలాడుట. అది గతించిన కాలంలో దేవుడు పరిశుద్ధ ప్రవక్తలద్వారా మాట్లాడిన విధానాన్ని, చివరగా తన సొంత కుమారుడైన యేసు ద్వారా పలికిన మాటలను ప్రకటిస్తూవున్నది. ఆయన ప్రవక్తలద్వారా, తన కుమారునిద్వారా పలికిన ప్రతి మాటయు మనకోసం బైబిలు పూటలయందు ముద్రించబడివున్నది. మనము పరిశుద్ధ గ్రంథమును తీసివేసినయెడల మనకు సంబంధించినంతవరకూ, దేవుడు నిశ్శబ్దంగానే ఉన్నట్టు. అయితే కొంతమంది మతసంబంధమైన ప్రజలు బైబిలుకు సంబంధించిన కొన్ని దర్శనములను మరియు జ్ఞానోదయాలను పరలోకమునుండి పొందుచున్నామని భావిస్తూవుంటారు. అయితే కోటానుకోట్ల ప్రజలెందరికో ఆ రకమైన సూచనలేవీ పరలోకమునుండి అనుగ్రహింపబడటం లేదు. పరలోకసంబంధమైన స్వరము కేవలము పరిశుద్ధ గ్రంథములో, దేవుని మాటలు వాక్యారూపంలో మాత్రమే ముద్రించబడివున్నవి అందులో మాత్రమే మనము దేవుని మాటలు చదువగలము, వినగలము – వేరే ఎక్కడ కూడా దేవుని మాటలను మనము పొందలేము.

పరిశుద్ధ గ్రంథముయొక్క నిబంధనలలో కావలసినంత వర్తమానము ముద్రించబడివున్నది. ప్రభువైన యేసు ఆయన జీవించివున్న కాలంలో పరిశుద్ధ గ్రంథమును చదివినందుకు ప్రజలను గద్దించలేదు కానీ, వారు చదివిన లేక వినిన దాని ప్రకారము

జీవించనందువలన ఆయన ఎన్నో మార్లు జనసమూహమును హెచ్చరిస్తూ గద్దించాడు. ఆయన ఈ క్రింది విధంగా చెప్పియున్నాడు.

లేఖనములయందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు, అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి. అయితే మీకు జీవము కలుగునట్లు మీరు నాయొద్దకు రానొల్లరు. (యోహాను 5:39-40).

పునరుత్థానము లేదని చెప్పెడి సద్దూకయ్యులతో, మీరు లేఖనములను ఎరుగక పొరబడుచున్నారు (మత్తయి 22:29) అంటూ ఈ క్రింది విధంగా వివరించియున్నాడు: మృతుల పునరుత్థానమునుగూర్చి - నేను అబ్రాహాము దేవుడను, ఇస్సాకు దేవుడను, యాకోబు దేవుడనైయున్నానని దేవుడు మీతో చెప్పినమాట మీరు చదువలేదా? ఆయన సజీవులకే దేవుడు గాని మృతులకు దేవుడు కాడని వారితో చెప్పెను. (మత్తయి 22:31-32).

యేసు, లేఖనములన్నియు ఆదినుంచి ఆయా వంశావాశలకు దేవుడు అనుగ్రహించిన వర్తమానమని మరియు వారు, దేవుని మాటలకు చెవియొగ్గక త్రోవతప్పియున్నారని చెప్పియున్నాడు.

## పరిశుద్ధ గ్రంథము
**The Holy Scriptures**

లుస్త్ర అను పట్టణస్తురాలైన యూదురాలు కుమారుడైన తిమోతి అను యువకున్ని సువార్త యొక్క పరిచర్యలో అపొస్తలుడైన పౌలు తన అనుచరుడుగా కలిగియుండెను. ఆ యువకునికి పౌలు, రెండు పత్రికలు వ్రాసియున్నాడు, ఒకదానియందు పౌలు ఈ క్రింది వాక్యములను ఉపయోగించియున్నాడు: క్రీస్తు యేసునందుంచవలసిన విశ్వాసముద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధలేఖనములను బాల్యమునుండి నీ వెరుగుదువు గనుక, నీవు నేర్చుకొని రూఢియని తెలిసికొన్నవి యెవరివలన నేర్చుకొంటివో ఆ సంగతి తెలుసుకొని, వాటియందు నిలుకడగా ఉండుము. (2తిమోతి 3:15)ఈ

తిమోతికి వ్రాసిన ఆ పత్రికద్వారా, అతడు ఏ రీతిగా పరిశుద్ధ గ్రంథము నుండి రక్షణార్థమైన జ్ఞానమును పొందివున్నాడో మనము కూడా గ్రహించగలము. తన తల్లియైన యూనికే ద్వారా మరియు అన్యమైన లూయద్వారా అతడు విశ్వాస సంబంధమైన ఆత్మీయ జ్ఞానమును పరిశుద్ధ గ్రంథమును పఠించుటద్వారా పొందియున్నాడు. అపొస్తలుల కార్యములు 17వ అధ్యాయమందు, బెరయాలోని ప్రజలకు, పౌలు మరియు సీల అను వారు ఏరీతిగా సువార్తను ప్రకటించియున్నారో వ్రాయబడివున్నది. వారు వాక్యమును ఎంతో సంతోషముగా స్వీకరించినప్పటికీ, పౌలు మరియు సీల చెప్పిన మాటలు ఆలాగున్నవో లేవో అని లేఖనములను పరిశోధించారు.

మీరు థెస్సలొనీకలో ఉన్నవారికంటె యోగ్యులైయుండిరి గనుక సంపూర్ణ సిద్ధమనస్సుతో వాక్యమును అంగీకరించి, పౌలును, సీలయును చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని ప్రతిదినమును లేఖనములను పరిశోధించుచువచ్చిరి (అపొ.కా. 17:11).

పౌలు మాటలు సత్యమైనవో కావో అని వారు లేఖనాలను పరిశోధించినప్పుడు, వారిని గద్దించలేదు కానీ, వారు ఆ రీతిగా ఆసక్తితో వాక్యపఠనం చేసినందుకు వారిని ఎంతగానో అభినందించియున్నాడు. ఆ ప్రకారంగా విశ్వాసమందు బలహీనులైన థెస్సలోనికైయులకు పౌలు ఈ క్రింది విధంగా వ్రాసియున్నాడు: సమస్తమును పరీక్షించి మేలైనదానిని చేపట్టుడి (1థెస్స. 5:21).

కనుక పై వచనాలన్నియు కూడా దేవుని గురించియు మరియు రక్షణార్థమైన అవసరతనుగురించియు, కావలసినంత వర్తమానమును అందించేవిగా వున్నవి మరియు సామాన్య ప్రజలు కూడా పఠించడం వారి వ్యక్తిగతమైన బాధ్యత అని రూఢిచేస్తూవున్నవి.

అపొస్తలుడైన పేతురు, పరిశుద్ధ గ్రంథములోని కొన్ని లేఖనములు గ్రహించుటలో కొందరు వాటిని అపార్థము చేసుకొనుచున్నారని (2పేతురు 3:16), విశ్వాసులను హెచ్చరించియున్నారు. అయితే పరిశుద్ధ గ్రంథపఠనము చేయకూడదని ఎప్పుడూ కూడా ఆజ్ఞాపించలేదు, కానీ ఇంకనూ చదువులాగున ప్రోత్సహించియున్నాడు.

క్రొత్తగా జన్మించిన శిశువులను పోలినవారై, నిర్మలమైన వాక్యమను పాలవలన రక్షణ విషయములో ఎదుగు నిమిత్తము, ఆ పాలను అపేక్షించుడి (1పేతురు 2:3).

వారి ఆత్మీయ జీవితము బలపడులాగున, దేవునిగూర్చిన జ్ఞానమునందు ఎదుగులాగున, దేవుని వాక్యమును శ్రద్ధతో చదువవలసిన అవసరం వుందని వారు హెచ్చరింపబడివున్నారు. అయితే వాక్యపఠనం చేయుటం వలన విశ్వాసం కోల్పోయి, అపాయకరమైన స్థితిలోకి నెట్టివేయబడతారని వారికి చెప్పబడలేదు. అయితే దీనికి వ్యతిరేకముగా, సాధారణ ప్రజలకు కూడా దేవుని గూర్చిన సత్యమును రక్షణార్ధమైన వర్తమానమును గ్రహించుటకు సులువుగావున్నదని స్పష్టపరచడమే ఈ సారాంశముయొక్క ముఖ్య ఉద్దేశ్యమైవున్నది. బైబిలు ప్రకారముగా మతస్థాపకుల అభిప్రాయము సరియైనది అయినప్పటికీ, కాలానుగుణంగా వారి తాత్పర్యములు అన్నియు తప్పుడు మార్గమున పడినవి.

## అనేక సంఘములు

**Many Churches**

పరిశుద్ధ గ్రంథము వెలుగులోనికి వచ్చినప్పటినుండి, అది మరుగు చేయబడటానికి కాదు కానీ, అందరికీ ప్రత్యక్షపరచడానికే, గందరగోళంగా తారువూరు భావాలను కలిగించడానికి కాదుకానీ అందరూ ఏకభావముతో ఐక్యత కలిగివుండటానికే, అందువలననే ఇది ప్రతి ఒక్కరి మాతృభాషలోనికి తర్జుమా చేయబడివున్నది. అయితే మతపరమైన స్వేచ్ఛ కలిగివున్నందున నేటి నవీన కాలంలో వివిధములైన ఎన్నో సంఘములు ఏర్పడివున్నవి. మరియు రాజ్యాంగపరమైన స్వాతంత్ర్యము కలిగివున్నందున వ్యక్తిగతమైన భావాలను వెలిబుచ్చుతూ అవే సత్యమైనవని ఋజువుచేయటం కొరకు ప్రయత్నంచేస్తున్నందున దీని ఫలితంగా మతములు మరుగుపడి పోవుటకు కారణమౌతున్నవి.

అసంతృప్తికరమైన ఈ ఫలితాలకు ప్రధానంగా రెండు క్రియలు కారణంగా అగుపడుచున్నవి.

మొదటిదిగా, బైబిలును యుక్తముగా లేక బాగుగా అర్థంచేసుకొనవలెనంటే, హృదయపూర్వకముగా దాని బోధనలకు, దాని ఉద్దేశ్యములకు, దాని సూచనలకు లోబడుటకు మరియు విధేయత చూపుటకు సిద్ధపడి, దానిని సమీపించవలసివుంటుంది. అయితే బాధపడవలసిన విషయం ఏంటంటే, అనేకులు ఇతర మార్గాలద్వారా నేర్చుకొని వారి సొంత ఆలోచనలతో, ముందుగా కలిగివున్న నిర్ణయాలతో, బైబిలును సమీపిస్తారు. తద్వారా వారు కలిగివున్న విశ్వాసమే లేక నమ్మకమే సరియైనదని రూఢిచేయటం కోసం, వారు నమ్మిన సిద్ధాంతమునకు బలాన్ని చేకూర్చే వచనాలేమైనా వున్నవా అని గ్రంథములోని పుటలలో వెతుకుతుంటారు. అంతేకాకుండా అనేకులు దేవున్నే వారికి తోచిన స్వరూపానికి మార్చవలెనన్న భావం కలిగివున్నవారిలా వ్యవహరిస్తారు. వారి సొంత కోరికలతో కలిగివున్న భావాల వెఖరిని బట్టి దేవుని గూర్చిన అభిప్రాయం కలిగివుంటారు. కనుక దేవుడు ఏలావుండాలని వారు ఆశిస్తారో, ఆ ప్రకారంగానే దేవున్ని నిర్మిస్తారు. బైబిలునందు దేవుడు ఏ రీతిగా ప్రత్యక్షపరచబడివున్నాడో దానిని త్రోసివేస్తారు. మరియు వారి సొంత ఆలోచనలతో వారి హృదయాలలో స్థాపించుకున్న దేవునికి, ఆధారాలేమైననూ కలవా అని లేఖనాలను అన్వేషిస్తారు. వారు కలిగివున్న భావాలే సత్యమని బైబిలు ఆధారాలున్నవని పదే, పదే ఆనందపడుతూ వారికి వారుగా సంతృప్తి చెందుతువుంటారు.

ఈ సంతృప్తి కేవలం బైబిలును పైపైకి చదవటంద్వారా మరియు, గ్రంథములో అక్కడక్కడవున్న వచనాలను, సారాంశములను, చదువుటద్వారా ముఖ్యంగా వారికి అనుకూలంగా కనిపించేవి, క్రమముగా లేని వచనాలను చదువుటద్వారా వారు లోలోపల సంతృప్తి చెందుతూ దానినే భద్రపరచుకుంటూవుంటారు. మరియు వారి భావాలకు వ్యతిరేకంగా వుండే ఏ రకమైన సారాంశములనైననూ తిరస్కరిస్తారు. అంతే కాకుండా వివిధ సిద్ధాంతములను స్థాపించి, వాటికి అనుకూలంగా, మరియు బలపరిచే వాక్యాలను ఒకదానితో ఒకటి కలిపి అదే సరియైనదని ఋజువుచేయటానికి ప్రయత్నిస్తారు. వారి సిద్ధాంతములు పదే పదే ఒకదానితో ఒకటి సంబంధం కలిగివుండేవిగావుంటాయి. చివరికి వారి బోధనల విషయమైన తర్కము లేక వాదము పూర్తి అంశమును గూర్చినదైవుండదు. కనుక సిద్ధాంతములోని వ్యతిరేకములను వారు గుర్తించలేకపోవుచున్నారు.

రెండవదిగా కొన్ని సంఘములు, ఒక సిద్ధాంతమును కలిగివుండి దాని ద్వారా ఇతర సంఘములమీద అధికారమును, ప్రభుత్వమును ప్రదర్శిస్తూవుంటారు. ఆ ప్రకారంగా బైబిలుయొక్క వేరే ఇతర ముఖ్యమైన బోధనలను తిరస్కరించడానికి కారణమౌతుంది. ఈ సిద్ధాంతములు బైబిలు సత్యముతో పొందిక లేక తప్పుడు ముగింపులతో

సాగుతూవుంటాయి మరియు రక్షణ విషయమై అర్థములేని తలంపులను కలిగివుంటారు.

కనుక నేటి మతపరమైన ప్రపంచంలో, దేవుని రాజ్యమును గురించి,బైబిలు ప్రేరేపించిన విధానము మరియు దాని అధికారమును గురించి, యేసు క్రీస్తు రెండవ ఆగమనమును గురించి, బాప్తిస్మముయొక్క ప్రాముఖ్యత, సంఘముయొక్క స్వభావసిద్ధమైన గుణము, ప్రభురాత్రి భోజనముయొక్క ప్రాముఖ్యత, మనుష్యుని సహజమైన స్వభావు, యేసు క్రీస్తు పునరుత్థానము మరియు మరణము, తరువాత దేవుడు ఏర్పాటుచేసివున్న నిత్యజీవమునుగురించి ఎంతో స్పష్టంగా, మరియు ఒక్కమాటగా వుండే వివరణము పొందటం అసాధ్యమైన విషయం.

కొన్ని వందల సంవత్సరాలుగా అమర్త్యమైన ఆత్మ అను అంశమును వారి వేదాంతాలలో ప్రధానమైన అంశముగా భావించుకొని, వారి ప్రజలకు బోధించే ఎన్నో సంఘాలు, నేడు వారి వేదాంతులు లేక గ్రంథకర్తలు, మరణించని ఆత్మ అను సిద్ధాంతము బైబిలునుండి కలిగినది కాదని, అది మనుష్యుల సంస్కృతి, సాంప్రదాయాలద్వారా కలిగినదే అని నిశ్చయించారు. అంతేకాకుండా వ్యక్తిగతంగా జీవించడమనేది మరణించిన తరువాత పరలోకమునకు గాలిలో ఎగిరి వెళ్ళే ఆత్మ రూపంలో కాదు, కానీ యేసు క్రీస్తు తిరిగి రెండవమారు వచ్చినప్పుడు, పునరుత్థానము ద్వారా నిత్యజీవము పొందెదమని వారు నిశ్చయించారు. మనుష్యుని సహజమైన స్వభావము ఇదే అని బైబిలు దృక్కోణమైయున్నది. అయితే అతి స్వల్ప క్రైస్తవులు మాత్రమే దీనిని విశ్వసిస్తున్నారు. మనుష్యుడు మరణతుల్యమైనవాడని, క్రీస్తు రెండవ రాకడలో మాత్రమే పునరుత్థానం జరుగుతుందని బైబిలు ఎంతో స్పష్టంగా పదే, పదే వివరిస్తున్నది. అయినప్పటికీ మరపరమైన ప్రపంచంలో దీని విషయమైన సందేహము, వ్యతిరేకత, ఇప్పటికీ వెల్లడి అగుచూనే వున్నది.

ఈ ఒక్క అంశమును తప్పుగా అర్థం చేసుకోవటం వలన, బైబిలు సత్యాన్వేషకులు ఎంతో గందరగోళమునకు గురికావటం జరుగుతుంది. అంతేకాకుండా ఈ భావము మనస్సులో కలిగివుండటంవలన, అసలు సత్యమేదో అర్థం కాక ఒకరకమైన భయముతో కూడిన దిగులుతో, నిరాశతో, దిక్కుతోచనివారుగా వుంటున్నారు.

కొన్ని సందర్భాలలో నిష్పక్షపాతవైఖరిని, లేక సమభావమును వ్యక్తపరచుట కొరకు నీవు ఏ సంఘస్థుడవైనను ఏమి, ఏ రకమైన విశ్వాసము కలిగివున్నను ఏమి అన్నియు మంచి బోధనలె కదా అ ఒకరినొకరు సమర్థించుకుంటారు.

## ఇది ప్రధానమైన విషయమా?

**Does it Matter?**

ముందుగా మనయొక్క కనీస పరిజ్ఞానమును పరిశీలించుకుందాం. ఉదాహరణకు ఒక మనుష్యుడు శస్త్రచికిత్స చేయించుకొనుట కొరకు వేచివున్నాడని వూహించుకొండి. మరియు అతడు తనకు చికిత్సచేసే వైద్యుడు, శస్త్రచికిత్సకు అవసరమైన మూలసూత్రములను అనుసరించుట ముఖ్యంకాదు, అందుకు కావలసిన పరికారాలుంటే చాలు, పనిని ప్రారంభించవచ్చు అను ఉద్దేశ్యమును కలిగివున్నట్లుగా, ఆ మనుష్యుడు కనిపెట్టినాడనుకొండి అప్పుడు ఏం జరుగుతుంది తప్పకుండా ఆ రోగి తనకు తానుగా హస్పిటల్ నుండి వెంటనే వెడలిపోతాడు

అదేవిధముగా ఒక మనుష్యుడు విమాన ప్రయాణముకొరకు సిద్ధపడుతున్నట్లుగా వూహించండి. ఆ విమానమును నడిపే వారు మూల సూత్రములను పాటించవలసిన అవసరం లెదు, విమానమును గాలిలోకి ఎగిరించటం ముఖ్యం, ఆ తరువాత ఏ దిశకు ప్రయాణించాలో అది నమ్మకం మీద ఆధారపడివుంటుంది అన్న భావన కలిగివున్నట్లుగా ఆ ప్రయాణికుడు గ్రహిస్తాడనుకొండి, అప్పుడేంజరుగుతుంది. తప్పకుండా అతడు ప్రయానమునకు వేరే మార్గాన్ని ఎన్నుకుంటాడు.

పై వివరణములు, ఊహాత్మకముగా మరియు కొంచెం అతిశయోక్తితో కూడిన కథలవలె వుండవచ్చు. అయినప్పటికీ దీనిని మతపరమైన విషయాలకు పోల్చి చూసినట్లయితే, శస్త్రచికిత్స విషయంలోను, విమాన ప్రయాణ విషయంలోనూ అది తప్పు అని, ప్రమాదకరం అని స్పష్టంగా విశదమౌతున్నప్పటికీ, అది నిరుపద్రవమైనది, యోగ్యమైనదే అని సమ్మతించవచ్చును కూడా. అనేకమంది ప్రజలు, నీవు దేవునిగుంచి ఏరకమైన నమ్మకము కలిగివున్నావో అది ముఖ్యం కాదు, అయితే జీవించినంత కాలం గౌరవంగా, మంచితనంతో జీవించడం ముఖ్యం అనే భావన కలిగియున్నారు. అయితే ఇది అంత వివేకముగా అగుపడుచున్నదా? ఈ ప్రపంచమును సృష్టించిన దేవుడు, మరియు ప్రతి

రోజు ఈ లోకమాలిన్యమును భరిస్తూ, మార్పు లేనటువంటి, మరియు ఖచ్చితమైనటువంటి న్యాయవిధులతో పాలిస్తున్న దేవునికి ఇది ఇష్టంగా వుంటుందా? పక్షపాతము లేకుండా సమభావంతో మనుష్యులు ఆయనను ఏరీతిగా సేవించగలరు?

పురుషులు మరియు స్త్రీలు, ఆయనను ఏరీతిగా సేవిస్తున్నారో మరియు ఆయన వాక్యమునకు వారు ఏరీతిగా స్పందిస్తున్నారో అను అంశముల మీద దేవుడు ముఖ్యమైన ఒక నిశ్చయభావము కలిగియున్నాడని, మనఃపూర్వకముగా నమ్మినయెడల, మనకు తోచినది నమ్ముట యుక్తమైనదే అని తలంచుట తప్పు కదా?

సత్యం ఏంటంటే ఈ అంశము మీద మనుష్యుడు తన సొంత భావాలను లేదా అభిప్రాయములను ఏర్పరచుకొనుటకు అవకాశమును పొందలేదు. దేవుడు తనకు తానుగా మాట్లాడియున్నాడు మరియు బైబిలు దేవుని వాక్యము అనబడుతూవున్నది. దానియందు దేవుడు నిజమైన మతమునకు ఉండవలసిన మూల సూత్రములను ప్రత్యక్షపరచియున్నాడు. ఆ సూత్రములద్వారా మనము దేవునికి సమీపముగా రాగలము, ఆయన చేత అంగీకరింపబడగలం మరియు ఆయన ఏర్పాటుచేసివున్న రక్షణను స్వీకరించగలం.

కనుక నిజమైన మతముయొక్క మూలసూత్రములను త్రోసివేయడం మూరత్వమౌతుంది. మరియు అపాయకరమౌతుంది. అది కేవలము శాస్త్ర చికిత్సకు సంబంధించిన మూలసూత్రాలు మరియు విమాన ప్రయాణానికి సంబంధించిన మూల సూత్రాలను తిరస్కరించడానికి సమానమైనది. తేడా ఏంటంటే, తిరస్కరించడం వలన కలిగే ప్రతిఫలం మతపరంగా మొదట స్పష్టంగా వుండకపోవచ్చు, అయితే తుదకు దాని పర్యవసానం మార్చలేనిదిగా, శాశ్వతమైనదిగా వుంటుంది. మతపరంగా, వైద్య విషయంలో మరియు గాలిలో ప్రయాణించే విషయంలో చూచినట్లుగా, ఎవ్వరైనా సరే వారి జీవితం అపాయంలో వుంటుంది. అది నీవే కావచ్చు?

## మతద్వేషము లేకపోవుట అనగా ఏమి?

**What about Tolerance?**

మతపరమైన ద్వేషము లేకపోవుట అనునది ఏరకమైన అడ్డంకులు లేకుండా స్వేచ్ఛగా దేవున్ని ఆరాధించే విషయంలో ఒక ఆశీర్వాదము వంటిది. అయితే అదే సమయంలో, మతపరమైన గ్రుడ్డితనము కలుగుతుంది, ఏందుకనగా ఏది సత్యము, ఏది అసత్యము అని చాలా మంది తెలుసుకొనలేకపోవుచున్నారు.

పురాతన కాలంలో, పురుషులు మరియు స్త్రీలు, మతపరంగా వారు కలిగివున్న ధృఢవిశ్వాసాలనుబట్టి వారు, ఏది సత్యమో, ఏది అసత్యమో అని గట్టిగా వాదించుకొనెడివారు. అయితే విశాలమైన మనస్తత్వము కలిగివుండే నేటి రోజుల్లో మతపరమైన వివాదాలు అన్నవి అంత పట్టింపులేని విషయాలుగా పరిగణిస్తున్నారు. నేటి రోజుల్లో శాంతి అన్న పదం ఉపయోగించటం, శాంతి స్థాపనకు మధ్యవర్తిత్వం జరిగించడం అను అంశములు రాజకీయంగా ప్రసిద్ధి చెందినవైవున్నవి.

కొన్ని భాగములను పరిశీలించినట్లైతే ఏదైనా కానీ దేనిగురించి అయినా సరే అంత త్వరగా ఒక నిర్ధారణకు లేక స్పష్టమైన ముగింపునకు రాలేక పోవుచున్నారు. కొన్నిమారులు ఇక్కడ తెలిపిన పదములు వినవచ్చు తర్కించుము, ఆలోచించుము అయితే ఎప్పటికీ ఒక నిశ్చయమైన తీర్పు చేయవద్దు లేక కొన్న మతాలు ఇతర మతాలకంటే మంచివి అయినప్పటికీ, నిజానికి అన్ని మతాలు మంచివే అని ఈ రకమైన మాటలు ఎన్నో వింటూంటాము. ఈ కోణమునుబట్టి చూడగా, ఇవి కేవలము మాటలు మాత్రమే. అయితే ఇది బైబిలు బోధనలకు పూర్తిగా వ్యతిరేకమైనది. ముఖ్యముగా అనగా బైబిలునందు ప్రత్యక్షపరచబడినట్లుగా చూస్తే నిజమైన మతం, పరమతముయెడల ద్వేషభావనము కలిగివుండుటే ఎందుకనినా, నిజమైన మతము, దానికి ప్రతి పక్షముగా వున్నదానిని, తప్పు అని నిరూపించడానికి ఎల్లప్పుడూ వ్యతిరేకభావమును ప్రదర్శించవలసివుంటుంది కనుక నిజమైన మతం పరమతంయెడల ద్వేషభావము కలిగివుండుట తప్పకాదు. దృక్కోణమును బట్టి చూడగా, దీనిని అంగీకరించడానికి అంత సౌఖ్యముగా ఉండకపోవచ్చు, అయితే నిజాయితీతో కూడిన మనస్తత్వము ఈ తర్కవాదము సరియైనదే అని అంగీకరిస్తుంది.

దేవున్ని సమీపించే విధానము విషయమై, బైబిలు ప్రాముఖ్యమైన పదాలను ఈ క్రింది విధంగా వివరిస్తుంది:

విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయన ఉన్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు

తప్పక నమ్మవలెనని గదా (హెబ్రీ. 11:6).

అసాధ్యము మరియు తప్పక అను పదాలను గమనించండి. ఇక్కడ గ్రంథకర్త దేవునియొద్దకు వచ్చుట మేలు అని చెప్పడంలేదు, లేక విశ్వాసము లేకుండా సమీపించుట కొంతవరకు కష్టమైన విషయం అని చెప్పడంలేదు. అయితే విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము మరియు వచ్చు ప్రతివాడు ఆయన ఉన్నాడని తప్పక నమ్మవలెను అని ఎంతో స్పష్టంగా చెప్పియున్నాడు. పై పదాలు సగం అర్థాన్ని ఇచ్చేవిగా లేవు. వచ్చు ప్రతివాడు తప్పక విశ్వసించాలి మరియు విశ్వాసము లేకుండా దేవున్ని సమీపించుట ఎంత మాత్రమును సరియైన పద్ధతి కాదు.

పై సారాంశము ఒక సందేహమును పెకైత్తిస్తుంది, నాకిష్టము వచ్చినట్లుగా ఎందుకు చేయకూడదు? నా యిష్టప్రకారము దేవున్ని ఆరాధిస్తే తప్పేంటి? అను ప్రశ్నలుఉద్భవించవచ్చు. అయితే దేవుడు వాని వాని మంచి క్రియలను బట్టి అంగీకరిస్తాడని బైబిలు చెప్పడంలేదు. ఇది అన్యాయంగాను, అసమ్మతమైనదిగాను ఉండవచ్చు. కొందరు కష్టతరమైన పరిస్థితుల్లో జన్మించివుండవచ్చు, మరియు పరువు పోగొట్టుకొంటూ భ్రష్టుడయ్యే పరిస్థితుల్లో జీవించిండవచ్చు, ఈ పరిస్థితుల్లో సహజంగా మంచితనం కలిగివుండుట ఎంతో ప్రయాసముతోను, శ్రమతోను కూడుకున్న విషయం; కొందరు అత్యంత అనుకూలమైన, యోగ్యమైన పరిస్తితుల్లో జన్మించివుండవచ్చు మరియు నలువైపులా అన్యోన్యమైన, సమ్మతమైన వాతావరణంలో జీవించివుండవచ్చు కనుక ఈ పరిస్థితులనుబట్టి మంచివాడు అనిపించుకోవడం సులువైన విషయమే. అయితే ఈ రకమైన పక్షపాతధోరణిలో, అన్యాయమైన మార్గంలో దేవుడు ప్రజలను అంగీకరించడు.

## దేవుని అంగీకారమునకు మూలాధారము

**The Basis for God's acceptance**

దేవుని దృష్టిలో అందరూ పాపులే మరియు ఆయన సన్నిధిలో తీర్పు తీర్చడానికి వారి వ్యక్తిగతమైన మంచితనము ఎంతో అల్పమైన విషయం. అయితే నిజాయితీ, పరిశుద్ధత మరియు న్యాయము అనువాటికి ఒకే ప్రమాణము కలదు. మరియు అది దేవునియొక్క ప్రమాణము. అంతేకాకుండా దేవుడు ఎట్టి పరిస్థితుల్లో కూడా పై విషయంలో రాజీపడడు. పురుషులయొక్కయు, స్త్రీల యొక్కయు అస్థిరతతో కూడినటువంటి స్వభావమునుబట్టి దేవుడు ఎట్టి పరిస్థితుల్లోను రాజీపడి సమాధానపడడు. ప్రస్తుత దినాలల్లోని పాపము, నోవహు లేక హవ్వ కాలంలోని పాపముకంటే ఏమాత్రమును తక్కువకాదు. పాపమును ద్వేషించే దేవుడు, పాపమును అంగీకరించు దేవునిగా ఎంత మాత్రమును మార్పుచెందడు. దేవుని ప్రమాణపూర్వకమైన నీతితో, మనుష్యుల మంచితనమును పోల్చిచూసినట్లైతే, అది కేవలము పెరగక, మోడుపారి మరియు క్షీణించినదైవుంటుంది. మనము ఎంతో యోగ్యమైన వారమని మనము ఋణములను పుంచుకొనువారముకామని, మన పొరుగువారికి ఎట్టి పరిస్థితుల్లోను హాని తలపెట్టేవారము కామని లెక్కలువేసిన హేతువులతో దేవుని దగ్గరకు రావడం ఎంతమాత్రమును సరియైన పద్ధతి కాదు. గౌరవము పొందు విషయంలో ఇది ప్రధానమైనది కావచ్చు, అయితే రక్షణ విషయంలో పై హేతువులు ఎంత మాత్రమును సరిపోవు. మనయొక్క నామమాత్రమైన నీతి దేవుని అనుగ్రహమును పొందడానికి రాయబారి కాదు. యెండిపోయే, లేక ఆశాభంగమయ్యే మన సొంత నీతిని విసర్జించి, దేవుని ప్రమాణస్థాయికి మనము చేరుకొనలేము అని ఒప్పుకొనడం ఉత్తమము, పశ్చాత్తాపమంటే ఇదే.

మొదటినుండి కూడా స్త్రీ, పురుషులు, వారి సహజసిద్ధమైన వ్యక్తిగత మంచితనముచేత మరియు అల్పమైన, అన్యాయమైన గుణలక్షణాలద్వారా అంగీకరింపబడలేరు, అయితే వారి విశ్వాసమూలముగా మాత్రమే వారిని దేవుడు అంగీకరిస్తాడు. వారు కలిగివున్న విశ్వాసమే నీతి అని దేవుడనిచేత ఎంచబడెను. దేవుని దగ్గరకు వచ్చువాడు ఆయన ఉన్నాడనియు నమ్మవలెనని, విశ్వాసములేకుండా దేవునికి ఇష్టుడైవుండుట అసాధ్యమని, విశ్వాసమూలముగా దోషనివారణము చేసే ఈ గొప్ప సిద్ధాంతము ఎంతో స్పష్టంగా వివరిస్తున్నది. అపొస్తలుడైన పౌలు ఒక వ్యక్తిని ఉదాహరణగా తీసుకొని ఇస్తున్న వివరనను గమనించుదాం; అతడే అబ్రాహాము. దేవుడు తన దూతలద్వారా ప్రత్యక్షపరచుకొని, మాట్లాడిన పిమ్మట, కొన్ని వాగ్దానాలను అబ్రాహాము పొందియున్నాడు. అయితే ఆ వాగ్దానములు ఆ కాలమందు సంపూర్ణం కాలేదు. అయితే అబ్రాహాము ఆ వాగ్దానములకు ప్రతికూలముగా చలించలేదు, కానీ వాటియందు

విశ్వాసముంచాడు, కనుకనే దేవుడు దానిని నీతి అని ఎంచియున్నాడు:

అవిశ్వాసమువలన దేవుని వాగ్దానమునుగూర్చి సందేహింపక దేవని మహిమపరచి, ఆయన వాగ్దానము చేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢీగా విశ్వసించి విశ్వాసమువలన బలము పొందెను. అందుచేత అది అతనికి నీతిగా ఎంచబడెను. అది అతనికి ఎంచబడెనని అతని నిమిత్తము మాత్రమే కాదు, మన ప్రభువైన యేసును మృతులలోనుండి లేపినవానియందు విశ్వాసముంచిన మనకును ఎంచబడునని మన నిమిత్తము కూడ వ్రాయబడెను. ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను (రోమా 4:20-25).

అబ్రాహాము విషయంలో అనుసరించిన మూలసూత్రాలే, రక్షణ కొరకు దేవున్ని సమీపించే ప్రతి ఒక్కరికీ, వర్తిస్తాయని అపొస్తలుడైన పౌలు ఎంతో నిశ్చయభావంతో చెప్పియున్నాడు.

దేవుని వాక్యమునందు విశ్వాసముంచడం అనగా, ప్రధానమైన క్రమముతో కూడిన దేవుని వాక్యమునందు విశ్వాసము కలిగియుండుటే, ఇదే నూతన జీవితానికి మూలమైనది మరియు నిజమైన మతానికి ప్రధాన ఆధారమైయున్నదియున్నది. అపొస్తలుడైన పేతురు వ్రాసినట్లుగా: మీరు క్షయబీజమునుండి కాక, శాశ్వతమగు జీవముగల దేవుని వాక్యమూలముగా అక్షయబీజమునుండి పుట్టింపబడినవారు... (1పేతురు 1:23).

కనుకనే క్రొత్త నిబంధన అంతయు నమ్మకము మరియు విశ్వాసము అను వాటి అవసరత విషయమై బలమైన నిర్ధారణ చేస్తూవున్నది.

ఆయన తన స్వకీయులయొద్దకు వచ్చెను; ఆయన స్వకీయులు ఆయనను అంగీకరింపలేదు. తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను (యోహాను 1:11-12).

విశ్వాసము లేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవునియొద్దకు వచ్చువాడు ఆయనయున్నాడనియు తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు తప్పక నమ్మవలెను గదా (హెబ్రీ. 11:6).

మరియు - మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి, బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును (మార్కు 16:15-16).

## విశ్వాసము లేక మూఢ నమ్మకము (భ్రమ)
**Faith or Superstition**

విశ్వాసము అనునది ఎంతో ప్రాముఖ్యమైనది. అనగా, దేవుడు ఆశిస్తున్న విశ్వాసమనునది, మనుష్యులు కల్పించినదో లేక తప్పుడు భావాలతో కూడుకున్న విశ్వాసము కాదు. అయితే దేవుడు ఏ విషయం మీద విశ్వాసము కలిగివుండవలెనని దృఢ నిశ్చయంతో చెప్పియున్నాడో అదే నిజమైన విశ్వాసం. ఎందుకనినా తప్పుడు సిద్ధాంతము మీద విశ్వాసము కలిగివుండుట అనునది నిజముగా మూఢ నమ్మకము లేదా భ్రమతో కూడిన విశ్వాసమైయున్నది. బైబిలు ఈ క్రింది విధంగా చెప్తూవున్నది:

అట్టివాడు తన అంతర్యములో లెక్కలు చూచుకొనువాడు (సామెతలు 23:7).

పై వచనము, ఒక మనుష్యునియొక్క స్థితి, ప్రవర్తన మరియు జీవించు విధానము, అతడు కలిగియున్న విశ్వాసము లేదా నమ్మకముమీద ఆధారపడియుండును అని తెలియజేస్తున్నది. అందువలన తప్పుడు విశ్వాసమనునది తప్పుడు జీవితమనే ప్రతిఫలాన్ని దయచేస్తుంది.

క్రొత్త నిబంధన గ్రంథకర్తలు పై విషయం బాగుగా యెరిగినవారై, విశ్వాసులమదరు సత్యాన్ని త్వరగా అన్వేషించి, బలంగా చేపట్టవలెనని ప్రేరేపించేవారు. ఈ అంశముమీద అపొస్తలుడైన పౌలు యొక్క బలమైన మాటలు ఈ క్రింది విధంగా వున్నవి.

మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను, పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను, మీకు ప్రకటించినయెడల అతడు శాపగ్రస్తుడవునుగాక (గలతీ. 1:8).

పై వాక్యము ఎంతో గంభీరమైన వచనాలతో కూడుకొనియున్నది, తప్పుడు బోధనలు చేసేవారికి రెండంతలు శాపము వస్తుందని పౌలు హెచ్చరించియున్నాడు. మనం ఇంతకుముందుగా చర్చించుకున్నట్లుగా మతద్వేషమునకు సంబంధించి పై వచనము ఒక ఉదాహరణగావున్నది. మరియు ప్రస్తుత నవీనమైన సర్వమత సమ్మేళనా భావాలకు పూర్తి

వ్యతిరేకముగా వున్నది. అంతేకాకుండా వివిధ మతశాఖలవారు దేవునిగూర్చి కలిగివున్న భావాలలో పూర్తిగా వ్యత్యాసాలు కలిగివుంటాయి. మరియు కొన్ని సమయాలలో వారి భావాలన్నియు కూడా ఏకంగా నాశనమునకు దారితీస్తాయి. కనుకనే అపొస్తలుడైన పౌలు తాను ప్రకటించిన సువార్త సత్యమైనదని దానికి వ్యతిరేకమైన ప్రతివిధమైన బోధనలన్నియు అసత్యములని ఎంతో దృఢనిశ్చయంతో సంభోధించియున్నాడు. దేవునిగూర్చియు ఆయన కలిగివున్న ఉద్దేశ్యమును గూర్చియు స్పష్టంగా వున్న సత్యమునుగూర్చి పౌలు ప్రమాణపూర్వకముగా అనుసరించడమే కాకుండా ఆ సత్యమునుండి వెడలిపోయేవారు గొప్ప అపాయంలో పడిపోతారని హెచ్చరించియున్నాడు.

ప్రస్తుత దినాలలో క్రైస్తవ విశ్వాసమునుగూర్చి అక్షర రూపంలో వ్రాతపూర్వకంగా నిర్వచించడం అసాధ్యమనే విషయం సర్వవ్యాప్తమైన విషయమే. కనుక విశ్వాసమనునది పూర్తిగా వ్యక్తిగతమైనది మరియు భావగర్భితమైన విషయమని తలంచబడియున్నది. ఈ కోణమునుబట్టియే అనేకులుఇ నీ విశ్వాసమేమైననూ లేక ఏ సంఘమునకు సంబంధించియున్నను అది అంత ప్రాముఖ్యమైన విషయం కాదు అని ప్రోత్సహిస్తూవున్నారు. అయితే సహజంగా ఆ రకమైన ఆలోచనలు పూర్తిగా తప్పు. ఎందుకనగా, క్రొత్త నిబంధన బోధనలను పరిశీలించినట్లైతే సంఘము అనునది సత్యమునకు పునాదియు మరియు స్తంభమునైయున్నది (1తిమోతి 3:15). బైబిలునందు ప్రత్యక్షపరచబడినట్లుగా, ప్రతి విశ్వాసి కూడా, వారియొక్క విశ్వాసమును మరియు వారి సంఘము, సత్యమునే పునాది మీద కట్టించుటలో భాధ్యత కలిగివున్నవారైయున్నారు.

యేసు నిజమైన మతమును గురించి సమరయ స్త్రీతో మాట్లాడినప్పుడు, ఆయన ఈ క్రింది వివరించిన సూచనాత్మకమైన పదములు వాడియున్నాడు: అయితే యథార్థముగా ఆరాధించువారు వారు ఆత్మతోను, సత్యముతోను, తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చేయున్నది; తన్ను ఆరాధించువారు అట్టి వారే కావలెనని తండ్రి కోరుచున్నాడు. (యోహాను 4:23).

ఇక్కడ యేసు భావము, నిజమైన మతము అందరికి కనుపించులాగున భయభక్తులు ప్రదర్శించేవారుగా కాకుండా, లేక ఆత్మీయ క్రియలను ప్రదర్శించే వారుగా వుండకూండా, అంతరంగమందు నిజమైన ఆత్మీయత కలిగివుండవలెనని చెప్పుటే యేసు భావమైయున్నది. ఇంకొక విధంగా చెప్పవలెనంటే, దేవుడు ఆజ్ఞాపించిన మార్గంలో జీవించవలసిన ఆవశ్యకత గురించి అతముఖ్యముగా వివరిస్తూవున్నవి. ఎందుకనగా, మన జీవితాలలో క్రియల ద్వారా దేవున్ని మహిమపరచక కేవలం మన పెదవులతో దేవున్ని స్తుతించుట సులభమే. మన హృదయంలో గర్వము కలిగివున్నప్పటికీ కీర్తనలు పాడుతూ మరియు విధేయతను ప్రదర్శిస్తూ ఆయన సన్నిధిలో మోకరించటం సులభమే. అయితే మన జీవిత క్రియలద్వారా దేవునికి విధేయత చూపటంద్వారా, ఇదే నిజమైన మతమని నిరూపించాలిఈ మరియు అణకువతోను, నమ్రతతోను దేవుని వాక్యమును పరిశోధించి, మన అనుదిన క్రియలలో ఆయన ఆజ్ఞలను అనుసరించాలి. ఆత్మతోను, సత్యముతోను ఆరాధించుట అనగా ఇదే.

## జీవము మరియు మరణమునకు సంబంధించిన విషయము

**A matter of Life and Death**

పై విషయము మతతత్వాలలో ఆసక్తికలిగివున్న వారికి మరియు మతపరమైన వాదనలను ఇష్టపడే వారికి మాత్రమే సంబంధించినది కాదు. అయితే ఇది జీవము మరియు మరణమునుగూర్చిన రక్షణను అన్వేషించే ప్రతి ఒక్కరికి సంబంధించిన విషయం. అయితే సత్యమును ఎక్కడ కనుగొనాలి అను ప్రశ్నకు, కేవలము బైబిలునందు ప్రత్యక్షపరచబడివున్న, నిరంతరము ఆధారములైన మూలసూత్రములు మాత్రమే సమాధానమివ్వగలవు. దేవుని సన్నిధికే మనము ఏ విధంగా సమీపస్తులము కాగలమో తెలిపే మూలసూత్రములు నిరంతరము ఉండేవి. వాటిని ప్రతి విషయంలోను, ప్రతి సమయములోను ఆచరణలో పెట్టాలి, అవి అంతములేనటువంటివి.

లేవీకాండమునందు, దేవుని మూల సూత్రములను తృణీకరించి, మూర్ఖంగా ప్రవర్తంచి చివరికి ఎంతో దుఃఖముతో వారి జీవితాలను ముగించిన ఇద్దరి వ్యక్తుల గురించి వ్రాయబడివున్నది. నాదాబు మరియు అబీహు అనువారు యెహోవాకు యాజకులుగావుండిరి. మరియు దేవుని ఆజ్ఞలచేత వారి జీవితాలు నడిపింపబడెను, కాని వారు మూర్ఖంగా ప్రవర్తించిరి.

అహరోను కుమారులైన నాదాబు, అబీహులు తమ తమ ధూపార్తులను తీసికొని వాటిలో నిప్పులుంచి వాటిమీద ధూపద్రవ్యమువేసి, యెహోవా తనకాజ్ఞాపింపని వేరొక అగ్నిని ఆయన సన్నిధికి తేగా, యెహోవా సన్నిధినుండి అగ్ని బయలుదేరి వారిని కాల్చివేసెను; వారు యెహోవా సన్నిధిని మృతిబొందిరి. అప్పుడు మోషే అహరోనుతో ఇట్లనెను – ఇది యెహోవా చెప్పిన మాట – నా యొద్దనుండు వారియందు నేను నన్ను పరిశుద్ధపరచుకొందును; ప్రజలందరియెదుట నన్ను మహిమపరచుకొందును. (లేవీ. కా. 10:1–3).

యాజకులు యెహోవా సన్నిధిలో ధూపము వేయడానికి అనుమతింపబడినవారు, మరియు అది ఏ రీతిగా చేయవలెనో ఎంతో జాగ్రత్తగా దేవుని చేత వివరించబడివున్నది. అయితే ఈ ఇద్దరు మనుష్యులు ప్రభువుయొక్క బలిపీఠము నుంచి కాకుండా వేరే మార్గంలో అపరిశుభ్రమైన అగ్నిని, దేవుని ఆజ్ఞలను తిరస్కరించి, దేవుని సన్నిధిని తెచ్చారు. ఇది తిరస్కారభావంతో లేక అగ్ని అనునది ఒక్కటేకదా అను భావంతో, లేక సాధారణంగా ప్రదర్శించే అవిధేయతవలన జరిగివుండవచ్చు. అయితే దేవుడు వారి ఆరాధనను తిరస్కరించాడు, ఎందుకనగా అది ఆయన ఆజ్ఞాపించిన విధంగా జరుగలేదుకనుక: ఉద్దేశము సరియైనది అయినప్పుడు ఏరకమైన తప్పుడు మార్గంలో అవలంభించినా, తమకు తోచినంతవరకు అది క్షమింపబడాలి, అని కొంతమంది భావించవచ్చు – అయితే దేవుని ఆరాధన విషయంలో ఇది ఎంతమాత్రమును సత్యముకాదు. అహరోను కుమారులయొక్క గతి లేక విధి, నిజరూపకముగా ప్రకటింపబడినందున ఏరకమైన కల్పనలు కానీ ఊహలు కానీ నిషేదించబడుచున్నవి, కనుక తుదకు వారి మధ్యమస్థితి తీర్పుచేయబడింది. కనుక పైవివరణ అంత కూడా, దేవుని సన్నిధిలో ఆరాధించడానికి మనుష్యులు నూతనంగా కల్పించిన పద్ధతుల విషయంలో దేవుడు నిష్పక్షపాతముగా వ్యవహరిస్తాడని స్పష్టపరుస్తున్నది. కనుక కేవలము మనకు సంతృప్తి కలిగించే విధానాలేవీ దేవున్ని సంతోషపరచలేవు.

సత్యము అనునది ఎప్పటికీ తప్పుడు పద్ధతులద్వారా లేదా మధ్యమస్థితి ద్వారా అభివృద్ధి చెందదు అని మరియు చీకిపోయిన పునాదులమీద ఉంచబడలేదని, బైబిలు పదే పదే బోధిస్తూవున్నది. దేవుని ఆజ్ఞలకు లోబడక నీవు ఎంతమాత్రమును దేవుని ఆరాధించలేవు. నాదాబు, అబీహులవలె ఆయన చిత్తమునకు మధ్యమ స్థితిలో వుంటూ, మనం దేవున్ని మహిమపరచలేము. అపచారమైన అగ్నితో నాదాబు, అబీహులవలె దేవుని సన్నిధికి వచ్చుట విధేయతతో కూడినటువంటి ఆరాధన కాదు – మనుష్యుల ప్రమాణములతో దేవున్ని ఆరాధించుట మంచిది కాదు. ఎందుకనగా దేవుడు వ్యక్తిత్వంలోను, ఉద్దేశ్యంలోనూ ఎంతమాత్రము మార్పు చెందువాడు కాడు. ఆయన సన్నిధిలో నిలిచి ఆయనను ఆరాధించుటకు కూడుకొనే ప్రతి ఒక్కరు, ఆయన చిత్తమును, ఉద్దేశ్యమునుగూర్చి తెలుసుకొనుటకై ఎంతో ఆసక్తి కలిగినవారైవుండాలి. ఆయన వాక్యమునకు విధేయత చూపిస్తూ, ఆయన చిత్తప్రకారము జీవించడానికి ప్రయత్నించవలెను. ఎందుకనగా మోషే తన సహోదరుని కుమారులు చనిపోయినప్పుడు చెప్పిన సూత్రం ఇప్పటికీ సత్యమే.

అప్పుడు మోషే అహరోనుతో ఇట్లనెను – ఇది యెహోవా చెప్పిన మాట – నా యొద్దనుండు వారియందు నేను నన్ను పరిశుద్ధపరచుకొందును; ప్రజలందరియెదుట నన్ను మహిమపరచుకొందును. (లేవీ.కా. 10:3).

## సత్యమును పరీక్షించుట
**The test of Truth**

ఇతరుల బోధలవలన మనము తప్పు దారిలోపడిపోతున్నామని, మనము కలిగివున్న విశ్వాసమును కోల్పోతున్నామని పదే పదే మనవిచేసుకోవటం మంచిది కాదు. పరలోకసంబంధమైన న్యాయస్థానంలో ఇది సరియైన ప్రతివాదమనిపించుకోదు. ప్రభువైన యేసు మాటల్ని గమనించండి:

గ్రుడ్డివాడు గ్రుడ్డివానికి త్రోవ చూపినయెడల వారిద్దరు గుంటలో పడుదురుగదా అనెను (మత్తయి 15:14).

మంచి తెలివిగలవారు, పండితులు అనబడే మనుష్యులద్వారా దేన్ని విశ్వసించాలో మరియు ఏంచేయాలో నేర్పబడియున్నామని చెప్పుట సరియైనది కాదు. పరీక్షించుట అనునది తెలివితేటలను బట్టి కాదు, అయితే సత్యము దేవుని వాక్యము చేత సరిసమానముగా ఉండవలెను. ఎంత జ్ఞానయుక్తంగా కనిపించినప్పటికీ మనుష్యులు కల్పించిన మతము

దేవుని మతమునకు సరిసమానము కాదు. యేసు పాత నిబంధనలోని ప్రవచనాలను ఉపయోగించుటద్వారా దీని అర్థమును బలపరుస్తున్నాడు.

ఈ ప్రజలు తమ పెదువలతో నన్ను ఘనపరచుదురు, గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది (మత్తయి 15:9; యెషయా 29:13).

పై వచనాన్ని కానీ దాని భావమును కానీ, నేటి ప్రఖ్యాతిగాంచిన మత బోధనలనుండి తీసివేసియున్నారు. ప్రస్తుత రోజుల్లో అనేకమైన క్రైస్తవ సంఘములలో ప్రఖ్యాతిగాంచిన బోధకులు అనగా దేవునిగూర్చి మరియు ఆయన ఉద్దేశ్యమునుగూర్చి బోధించేవాళ్లు, క్రీస్తు పురుత్థానమును తిరస్కరిస్తున్నారు. శక్తిగల దేవుని వాక్యమును సందేహిస్తూ, ఆయన ఆజ్ఞలను నేలపాలుచేస్తూ త్రోసివేస్తువున్నారు. కనుక పై సారాంశమంతయు కూడా మతపరమైన పండితుల (బైబిలు బోధకులు)ను ఆనవాలుగా తీసుకొని వారి బోధనలచేత మనస్సులో ముద్రవేయబడకూడదనే నీతిని ప్రతిఫలింపజేస్తున్నది. పాండిత్యమే దేవుని వాక్యమును విశ్వసించడానికి సహకరించినట్లైతే మనము దానికి ఋణపడివుంవచ్చిచ్చు, అయితే పరలోక సంబంధమైన జ్ఞానమునకు మనుష్యుల నైపుణ్యత అవసరం అని బైబిలునందు ఎక్కడ కూడా సూచింపబడలేదు. అయితే దీనికి బదులుగా నమ్రతతో, విధేయత ప్రదర్శిస్తు, వినయముతో, పశ్చాత్తాపముతో కూడిన ఆత్మను కలిగివున్నట్తే, సత్యము తనకు తానుగా బయలుపడుతుందని బైబిలు బోధిస్తూవున్నది.

## బైబిలు బోధన
**Bible Teaching**

క్రైస్తవ విశ్వాసమునకు సంబంధించిన గొప్ప సిద్ధాంతములన్నియు యథార్థతతో కూడిన సత్యములమీద ఆధారపడివున్నవి. సత్యాన్ని తిరస్కరించినట్లైతే, నీవు తప్పుడు సిద్ధాంతమును కలిగివుండవలసివస్తుంది. యేసు క్రీస్తు ఒక కన్యకు జన్మించియున్నాడను సత్యమును తిరస్కరించినట్లైతే, ఆయన దేవుని కుమారడనబడక యోసేపు కుమారుడు కావలసివస్తుంది. ఆయన కొంత కాలమువరకు మాత్రమే నరుడుగా చేయబడియున్నాడు మరియు పునరుత్థానుడైన తరువాత దేవదూతల స్వభావాన్ని ధరించుకొన్నాడు.

భౌతికపరమైన యేసు పునరుత్థానమును తిరస్కరించినట్లైతే, విశ్వాసమునకు సంబంధించిన మూలాధారమును కొట్టివేయడమే కాకుండా అపొస్తలుల సాక్ష్యము తప్పు అని భావించినట్లుగా కనబడును. మరియు మృతులు నిరంతరము తమ సమాధుల్లోనే ఉండవలసివస్తుంది.

యేసు చేసిన అద్భుతములను తిరస్కరించినట్లైతే, అతని వాస్తవమైన స్థితి మరియు అధికారము అంతయు వేషం వేసుకొని చేసిన నాటకం అవుతుంది, ఎందుకనగా ఆయన చేసిన అద్భుత కార్యములే, ఆయన దేవుని కుమారుడనుటకు సూచనలని ఆయనే చెప్పియున్నాడు.

చివరగా సత్యాన్ని అన్వేషించేవాడు, ముందుగా సిద్ధపరచివున్న విషయాలను నమ్మక, వ్యక్తిగతంగా దేవుని సన్నిధిలో నిలబడవలసివుంటుందన్న సత్యాన్ని గుర్తెరిగి, బైబిలు తనకు తానుగా బోధిస్తున్న సత్యమును జాగ్రత్తగా పరిశీలన చేయవలసివుంటుంది.

ప్రధానమైన విషయాలలో ఒకదానిని పరిశీలించినట్లైతే నిజమైన ఆత్మీయ సిద్ధాంతమును నిర్వచించినది క్రొత్త నిబంధన గ్రంథమే. నేటి దినాలలో క్రైస్తవ విశ్వాసమనునది ఆత్మీయ సిద్ధాంతపరమైన వివరణములయందు నిక్షిప్తమైలేదు – అది మర్మగర్భితముగా వుండి వివరించుటకు సాధ్యపడని విషయమని కొన్ని సమయాలలో చెప్పబడెను. ఇదే నిజమైతే గలతీయులకు వ్రాసిన పత్రిక 1:6లో అపొస్తలుడైన పౌలు వ్రాసినట్లుగా, విశ్వసించిన సత్యసువార్తను వదిలి భిన్నమైన సువార్తతట్టుకు కొందరు తిరిగినందువలన తనకు ఆశ్చర్యమగుచున్నది అని చెప్పడం వింతను గొలిపేదిగా వుంటుంది. గమనించవలసిన విషయం ఈ విధంగా వుంటుంది: విశ్వసించిన సువార్త నుండి కొందరు తిరిగిపోయివున్నారు అని చెప్పినప్పుడు, ఆ విశ్వసించిన సువార్త వివరించబడక ఎలావుంటుంది? నిశ్చయముగా క్రొత్త నిబంధన యొక్క బోధనలు, తీర్పును విధించడానికి అనుకూలమైన విశేషణముతో కూడిన ప్రమాణముల గురించినదైయున్నది. దేవుడు ఎంతో ఓపికతో, తనను గూర్చి మరియు తన ఉద్దేశ్యమునుగూర్చి ఎంతో స్పష్టముగా బైబిల్లో వివరించినప్పుడు, మనము మనకు నచ్చిన విషయాలను ఇతరులద్వారా విని లేదా మన స్వంత అభిప్రాయములయందు విశ్వసించి, ఆ విధంగా చేయుట సరియైనదే అని భావించుట బుద్ధిహీనతకు సూచనగా కనబడును.

ఈ అంశము మీద పాత నిబంధనయొక్క సారాంశము ఎంతో స్పష్టంగా వున్నది: ఎవడు దీనుడై నలిగిన హృదయముగలవాడై నామాట విని వణకుచుండునో వానినే నేను దృష్టించుచున్నాను [యెషయా 66:2].

దేవుని మాట విని వనకుట అనఙ్ఞా, దానిని అర్థంచేసుకోవడం, విశ్వసించడం, మరియు విధేయత చూపించడం. ప్రజలు తమను తాము తృప్తిపరచుకొనడానికి ప్రయత్నించనియెడల దేవుడు ప్రత్యక్షపరచిన సత్యమును నిష్పక్షపాతంగా స్వీకరించగలరు. స్త్రీలు మరియు పురుషులు ఎంతో శ్రద్ధతోను మరియు నిజాయితీతోను వారి విశ్వాసమును పరిశీలించుకొనవలెను.

## జీవమును అనుగ్రహించు సిద్ధాంతములు బయలుపరచబడియున్నవి
**Life-saving doctirnes to be discovered**

దేవుని వాక్యముచేత, వారి సొంత మతమును సున్నిత పరిశీలన చేయవలెనన్న అంశముయొక్క ప్రోత్సాహమునకు స్పందించే ప్రతివారు, వారి జీవితాలలో వారు విశ్వసించినవి అసత్యములని తెలిసినప్పుడు ఆశ్చర్యానికి లోనౌతారు.

ఇది తన వ్యక్తిగత అనుభవమని ఈ పుస్తక గ్రంథకర్తకూడా అంగీకరిస్తున్నాడు. బైబిలును పరిశీలనాపూర్వకంగా పఠించడంద్వారా, అమర్త్యమైన ఆత్మ అను సిద్ధాంతము తప్పు అనియు, ఆత్మలు స్వర్గానికి లేక పాతాళానికి వెళ్తాయనే సాంప్రదాయపూర్వకమైన భావాలన్నియు తప్పు అనియు, అంతేకాకుండా పరిశుద్ధ గ్రంథపఠనము, దయ్యములు, అపవాది మరియు ప్రేతాత్మలయొక్క భయము నుండి కూడా ఈ గ్రంథకర్తను విమోచించియున్నది.

అంతేకాకుండా, బైబిలు పఠనము, అసాధారణమైన మరియు నిజమైన పునరుత్థానమునుగూర్చియు, అది ఈ లోకమునకు రాజుగా రానైయున్న యేసు క్రీస్తు రెండవరాకడ సమయంలో జరుగుతుందని వెలుగులోనికి తెచ్చింది. అంతేకాకుండా దేవుని గూర్చియు, ఆయన రాజ్యమునుగూర్చియు మరియు మానవ రాజ్యములన్నియు ఎక్కడైతే ఒక దానికొకటి పొడిపొడిగా రాలి నశించిపోతాయో, అక్కడే దేవుని రాజ్యము అనగా ఈ భూమి మీదనే స్థాపింపబడుతుందనే ప్రకాశమానమైన జ్ఞానమును కలుగజేసింది. పాపముచేత లేక అనారోగ్యముచేత నశింపబడని నిత్యజీవమునుగూర్చిన ఆశను, నిరీక్షణను, విశ్వాసమును బయలుపరచింది; అది అమర్త్యమైనది. భూమిపై స్థాపింపబడే దేవుని రాజ్యంలో, క్రీస్తుతోపాటు ఆశ్చర్యకరమైనదిగా, శాంతి సమాధానములతో నిండివుండే జీవితమైవుంటుంది.

బాప్తిస్మము పొందవలెనన్న ప్రధానమైన ఆజ్ఞలకు ఈ పుస్తక గ్రంథకర్త సరియైన రీతిలో విధేయత చూపించకపోవటాన్ని గురించి ఋజువు చేసింది. అయితే శ్రద్ధగా బైబిలును పరిశీలన చేయుటంద్వారా, నిజమైన ఆత్మీయ బోధనకు వ్యతిరేకంగా శిశువుగా వున్నప్పుడు ఈ గ్రంథకర్త పొందిన చిలకరింపు బాప్తిస్మము సరియైనది కాదని ఋజువుచేసింది. అయితే బాప్తిస్మమనునది విశ్వాసముద్వారా విధేయతను ప్రదర్శిస్తూ, - స్వచ్ఛందముగా పాతజీవితముయొక్క మరణమునకు సాదృశ్యంగా నీటిలో పాతిపెట్టడము, మరియు విధేయతతో కూడిన నూతన జీవితమును ప్రారంభించడానికి నీటిలోనుండి తిరిగి లేవడము అనే క్రియనుగూర్చి బైబిలు దృష్టాంతముగా ప్రత్యక్షపరుస్తూవున్నది.

ప్రారంభపు సంఘముయొక్క రోజుల్లో ఎందరో విశ్వాసులు, చేపట్టిన విశ్వాసమును కాపాడుకొనుటకై, భౌతికపరంగా ఆకలిచేత, మరియు మత విరోధులచేత రాళ్లు రువ్వుటద్వారా చంపబడినారు. వారు నమ్మిన విశ్వాసమునకు వ్యతిరేకంగా అనేకులు వీరి మీదికి విరోధముగా పురికొల్పబడినారు. అనేకమైన శ్రమలెన్నటినో వారు సహించారు, ఎందుకనగా వారు నమ్మిన సిద్ధాంతము జీవాధారమైనవని విశ్వసించియున్నారు. కనుక [అపొ.కా. 5:29]లో మనుష్యులకు కాదు, దేవునికే మేము లోబడవలెనుగదా అని పేతురు చెప్పిన దానికి సరియైన రీతిగా స్పందించారు. మనము దేన్ని నమ్ముచున్నమో ఎవరిని ఆరాధిస్తున్నామో అన్నది ప్రాముఖ్యం కానప్పుడు, సత్యమును ప్రకటించే విషయంలో శిష్యులు తమ ప్రానాలను కూడ లెక్కజేయకపోరాడిన పోరాటము వ్యర్థముగా కనబడును.

## జీవాధారమైన విశ్వాసమునకు మూడు ఉదాహరణలు
**Three examples of Living Faith**

దేవునిచేత బయలుపరచబడిన సత్యముగూర్చి, ప్రాధాన్యతనుగూర్చి పై అంశములలో మనము నేర్చుకున్న విధంగా, ఆ మూలసూత్రములను అపొస్తలులు వారి

జీవితంలో ఏ రీతిగా క్రియరూపంలో వుంచారో పరిశీలించడం ఎంతో ప్రయోజనకరంగా వుంటుంది. అపొస్తలుల క్యాములు 10వ అధ్యాయమందు కొర్నేలీ అను మనుష్యునిగూర్చి ఆసక్తికరమైన విషయము వ్రాయబడివున్నది. అందు తెలిపినట్లుగా అతడు, అతని కుటుంభమంతయు దేవునియెడల భయబక్తులుగల వారని వ్రాయబడివున్నది. అతడు ఎల్లప్పుడూ దేవునికి ప్రార్థనలు చేస్తూ, బీదలకు దన సహాయం చేసేవాడు (10:2). క్రీస్తును గురించి మరియు ఆయన రాజ్యమును గూర్చి అతనికి, అతని అనుచరులకును సువార్తను ప్రకటించడానికి దేవుడు పేతురును పంపించియున్నాడు. ఎప్పుడైతే కొర్నేలీ మరియు అతని కుటుంబము, పేతురు ద్వారా సువార్తమానమును విన్నారో ఆ క్షణమందే దానిని విశ్వసించి, రక్షణార్థమైన యేసు క్రీస్తు నామములోనికి బాప్తిస్మము పొందారు. (10:48).

పై వివరణనుబట్టి ఆసక్తికరమైన విషయం ఏమనగా, కొర్నేలీ దేవునియందు ఎంతటి భయభక్తులు గలవాడైనప్పటికీ, అనుదినము ప్రార్థనలు చేస్తూ దేవునియందు విశ్వాసము కలిగివున్నప్పటికీ, మరియు సంఘములో మంచి పేరు, దయ, కనికరము, ధర్మగుణము కలిగివున్నవాడైప్పటికీ, వీటన్నిటికి మించి రక్షింపబడుటకొరకు సత్యమును తెలిసికొని దానికి తగినట్లుగా విధేయతను చూపించవలసిన అవసరత కొర్నేలీ కలిగియుండెను. నేటి ప్రమాణములనుబట్టి దేవునిచేత అంగీకరింపబడుటకు కొర్నేలీ కలిగివున్న గుణలక్షణాలు చాలని చాలామంది ప్రజలు భావించవచ్చు, అయితే ఈ పుస్తక వృత్తాంతమంతయు, వ్యక్తిగతంగా మనకునచ్చిన ఏరకమైన నమ్మికలు కలిగివున్నను అది ప్రాముఖ్యం కాదు అని తెలియజేస్తుంది. అతడు దేవుని గూర్చిన, ఆయన సంకల్ప ఉద్దేశ్యమునుగూర్చిన సత్యము తెలుసుకోవలసిన అవసరత కలిగివున్నాడు, కనుకనే కొర్నేలీ విశ్వాము కలిగినవాడై బయలుపరచబడిన సత్యమునకు తగిన విధంగా స్పందించాడు, అనగా నమ్మి బాప్తిస్మము పొందాడు.

అదేవిధంగా అపొస్తలుల కార్యములు 8వ అధ్యాయమందు ఇంకొక అంశము సూచన ప్రాయంగా వ్రాయబడివున్నది. నేటి ప్రమాణములను బట్టి అనుదినము పరిశుద్ధ గ్రంథమును పఠించేవాడు మరియు క్రమము తప్పక మందిరమునకు (చర్చికి) వెళ్లేవాడు అని చెప్పవచ్చు. అతడు యెరూషలేములోని మందిరములో దేవుని ఆరాధించి తిరిగి తన స్వదేశమునకు వెళ్తున్న ఐతియోపీయుడు. అతడు తన రథములో కూర్చొని యెషయా గ్రంథములోని 53వ అధ్యాయమును చదువుతువుండెను. అతడు చదువుతన్న అంశమును గూర్చి సరియైనవిధంగా గ్రహించులాగున అతనికి సహాయము చేయవలెనని ఫిలిప్పి, దూత చేత ఆజ్ఞాపించబడినాడు. కనుక ఫిలిప్పు అతని రథమును సమీపించి, యేసు క్రీస్తును గూర్చిన సత్యమును అతనికి వివరించాడు. ఆ విధంగా ప్రయాణంలో యేసునుగూర్చిన సువార్తమానమును చర్చిస్తు, నీళ్లున్న ప్రదేశమునకు సమీపించినప్పుడు బాప్తిస్మము పొందుటకు ఆటంకమేమని అతడు ఫిలిప్పునడిగి బాప్తిస్మము పొందెను. కనుక మరియొక్క సారి పై వృత్తాంతమును బట్టి ఆత్మీయంగా మార్పుపొందుటకు విశ్వాసమే ప్రధానాంశము అని విషదపడుచున్నది.

మూడవ ఉదాహరణము అపొల్లోను గురించినది. అతడు విద్వాంసుడును, లేఖనములయందు ప్రవీణుడునైయుండెను. (అపొ.కా. 18:24). అతడు ప్రభువు మార్గము విషయమై ఉపదేశము పొంది, తన ఆత్మయందు తీవ్రపడి, యోహాను బాప్తిస్మము మాత్రమే తెలిసికొనినవాడైనను యేసునుగూర్చిన సంగతులు వివరముగా సమాజమందిరములో, ధైర్యముగా మాటలాడినట్లుగా (18:25) చెప్పబడియున్నది. అయితే ఆయన ఇంకనూ సంపూర్ణమైన సందశమును పొందవలసిన అవసరత కలిగివున్నాడని లేఖనాలు స్పష్టపరుస్తున్నవి. ఇద్దరు శిష్యులు, అకుల మరియు ప్రిస్కిల్ల, అతని చేర్చుకొని దేవుని మార్గమును మరిపూర్తిగా అతనికి విషదపరచిరి (18:26). కనుక దేవుని మార్గములగురించి ఎంతో స్పష్టంగా తెలుసుకొనుట అతనికి జీవాధారమైన విషయమని స్పష్టపడుచున్నది.

## ముగింపు

**Conclusion**

పై వివరణంతటినిబట్టి – ముందుగా దేవునియందు భయభక్తులుకలిగి అనుదినము ప్రార్థనలుచేస్తు విశ్వాసము కలిగి జీవించిన మనుష్యుడు; రెండవదిగా అనుదినము బైబిలు పఠనము చేస్తూ, క్రమము తప్పక దేవున్ని ఆరాధించుటకు మందిరమునకు వెళ్లేవాడు. మరియు మూడవదిగా లేఖనములయందు ప్రావీణ్యము

కలిగివుండి ఆత్మయందు తీవ్రపడి సమాజమందిరములలో ధైర్యంగా బోధించిన మనుష్యుడు; అయితే ఈ ముగ్గురి విషయంలో కూడా వారు సత్యమునుగూర్చి ఎంతో స్పష్టంగా తెలుసుకొనవలసిన అవసరత కలిగియుండెను. వ్యక్తిగతంగా తాము కలిగివున్న సిద్ధాంతమే సరియైనదని నమ్మే మతపరమైన ప్రజలకు ఈ మూడు ఉదాహరణలలో ఒక్కటైనా అలాంటి సిద్ధాంతములు ఉత్తమము అని తెలియజేయుట లేదు.

ఈ అంశమునుగూర్చిన భావాలను పరిశీలించగా, ఎవరైతే వారి మతమును గూర్చిన వ్యవహారమునందు మధ్యమ స్థితిలో ఉంటున్నారో, వారి విశ్వాసమునకు మూలము లేక ఆధారము, దేవుని వాక్యనుసారమైన బోధనకు తగిన విధంగావున్నదా లేదా అని ఎంతో జాగ్రత్తగా, శ్రద్ధతో పరిశీలన చేయవలసివుంది. రక్షణ కలిగించే విశ్వాసమే నిజమైన విశ్వాసము, కనుక నిజమైన విశ్వాసమేదో దానినే చేపట్టాలి. మనుష్యుల కల్పనా చాతుర్యంతో, సంస్కృతిపరమైన ఆచారంతో కూడివుండే విశ్వాసము అనునది నేడు దౌర్భాగ్యమైయున్నది. ఇలాంటి విశ్వాసము, యేసు కాలంలో కూడా ప్రాచుర్యంలో ఉండెను.

## నేను ఏ సంఘస్థుడను అనునది ప్రాముఖ్యమైన విషయమా?

**Bible**

మనము దేనిని విశ్వసించుచున్నాము అనునది ప్రాముఖ్యమైనది అని బైబిల్లో చూసాము. అయితే చివరిగా పై ప్రశ్నకు సమాధానం, ఏ విషయమునుగూర్చి విచారణ చేస్తున్నాడో దానిమీద ఆధారపడివుంటుంది. అనుకూలమైన స్నేహం కోసం, లేక ఎక్కడైనా దేవుని ఆరాధించవలసినదే కదా – అను నమ్మికతో సంతృప్తి చెందుతున్నట్లైతే పై ప్రశ్నకు సమాధానం, ప్రాముఖ్యమైనది కాదు అని చెప్పవలసివుంటుంది. అలా కాకుండా ఒకడు నిత్యజీవమును, మరియు దేవునికి అనుకూలమైన ఆరాధన పద్ధతులను అన్వేషిస్తున్నట్లైతే పై ప్రశ్నకు సమాధానంగా **అవును** అని చెప్పవలసివుంటుంది.

**డెన్నిస్ గిల్లెట్**
**Dennis Gillett**

ప్రచురణకర్త వివరణము:

డెన్నిస్ గిల్లెట్ అను ఈ గ్రంథకర్త రోమన్ కాథలిక్ గా పెంచబడి, యాజకత్వము కొరకు శిక్షణను ప్రారంభించాడు. అతని బైబిలు పఠనము అనేక సందేహములు కలగడానికి కారణమైంది. ఆయనకు ఇవ్వబడిన సమాధానాలు ఆయనకు తృప్తిపరచనందున ఇంకా లోతుగా గ్రథపఠనం చేసాడు. చివరికి దేవుని గురించి మరియు సువార్తను గురించి ఆయన విశ్వాసమును అంతటిని పూర్తిగా మార్చుకున్నాడు. నేడు ఆయన, క్రీస్తు రెండవరాకడ కొరకు మరియు మృతుల పునరుత్థానము కొరకు నిరీక్షిస్తూ, నిద్రించియున్నాడు.

ఈ చిన్న పుస్తకము 1999 సంవత్సరమునందు దక్షిణ ఆసియాలో ప్రచురించు నిమిత్తము, క్రిష్టడెల్ఫియన్ మేగజైన్ మరియు ముద్రణ సంస్థ బర్మింగ్‌హామ్, ఇంగ్లాండు, వారి అనుమతితో ముద్రించబడినది.